**A treatise on the small pox / by W.C. Maclean, 1849 ; translated and adapted for the natives of India, and translated from Hindoostanee into English and Teloogoo, by J. Shortt.**

**Contributors**

Maclean, William Campbell, 1811-1898.
Shortt, John.
Royal College of Surgeons of England

**Publication/Creation**

Madras : Printed by H. Smith, 1858.

**Persistent URL**

https://wellcomecollection.org/works/h7rggyu3

**Provider**

Royal College of Surgeons

**License and attribution**

This material has been provided by This material has been provided by The Royal College of Surgeons of England. The original may be consulted at The Royal College of Surgeons of England. where the originals may be consulted. This work has been identified as being free of known restrictions under copyright law, including all related and neighbouring rights and is being made available under the Creative Commons, Public Domain Mark.

You can copy, modify, distribute and perform the work, even for commercial purposes, without asking permission.

Wellcome Collection
183 Euston Road
London NW1 2BE UK
T +44 (0)20 7611 8722
E library@wellcomecollection.org
https://wellcomecollection.org

# A TREATISE

ON

# THE SMALL POX.

BY

W. C. MACLEAN, ESQ., M. D.,
RESIDENCY SURGEON, HYDERABAD.

1849.

MODIFIED AND ADAPTED FOR THE NATIVES OF INDIA, AND TRANSLATED FROM HINDOOSTANEE INTO ENGLISH AND TELOOGOO.

BY

J. SHORTT, ESQ., M. D.,
MEMBER AND LICENTIATE OF MIDWIFERY OF THE ROYAL COLLEGE OF SURGEONS, LONDON
ASSISTANT SURGEON, MADRAS ARMY.

ROYAL COLLEGE OF SURGEONS

PRESENTED by the AUTHOR.

NOTE—PARAS 43 AND 44, ARE BY THE TRANSLATOR.

MADRAS:
PRINTED BY H. SMITH, AT THE FORT ST. GEORGE GAZETTE PRESS.
1858.

౧౮౮౯ సంవత్సరములో

హైద్రాబాదు

రెసిడెంటు సర్జను గానుండిన డబ్లియూ. సీ. మక్లీను రెయిన్ క్వాయరు, యం. డీ.

ధొరగారివలన

# స్ఫోటకపు వ్యాధినిగురించి రచియింపబడిన

# చరిత్రమును

ఇండియాదేశపుజనులకు బోధపడుటకుతగురీతిగా ప్రసవచికిత్సకు
అధికారమునుపొందియుండెడి

రణచికిత్సకులరాజపాఠశాలకు అధ్యక్షులున్ను, చన్నపట్టణపుసైన్యమునకు సహాయ
రణచికిత్సకులునైన

జె. షార్టురెయిన్ క్వాయరు, యం. డీ.
ధొరవారివలన

హిందుస్థానీభాషలోనుంచి ఇంగిలీషు ఆంధ్రభాషలలో భాషాంతరముచేయబడి

ప్రచురముచేయబడినది.

---

ఈగ్రంథములోని-౮౩-౮౮-కలములు భాషాంతరముచేసినవారివలన వ్రాయబడినవి.

౧౮౯౦ సం॥

# SMALL POX.

1. The great prevalence of the disease small pox in all the country of India, and the loss of life in every country, to the young and old of every age and nation, from this destructive disease, makes me anxious to write and proclaim to all, a short narrative of the past history, symptoms, and progress of the disease.

2. My desire is that the above named disease, should be moderated, or be removed from this country if possible.

3. This is a wonderful disease, I shall now describe its symptoms. As a rule it is communicable from one person to another, and attacks a person but once in his life. It sets in with fever, and at a certain time, small burning pimples make their appearance, and these frequently spread over the whole body.

4. These pimples have remarkable peculiarities. Small pox, measles, and plague, these three diseases have an affinity, more or less, to each other.

5. These diseases are capable of propagation from one to another. To take the disease, it is not necessary a healthy individual should touch the person attacked with small pox, or the matter, filth, &c., because it is sufficient to touch the clothes or breathe the air.

6. It is impossible to explain how small pox originated, but it is sufficient to know, that this disease is propagated with certainty from one to another; there is no other cause besides this.

7. Small pox is such a disease that no other can arrest it, the appearance and symptoms of this disease are so fearful that man always dreads it. The Physicians of every country have fully observed its

# మశూచికము అనగా స్ఫోటకము.

౧. ఈస్ఫోటకమను వ్యాధి ఇండియాదేశములోఅంతటా ప్రబలముగా వ్యాపించియుండుటయను అందువలన సమస్తజాతులలో ఆబాలవృద్ధులకు కలుగు ప్రాణహింసయనుబట్టి ఆవ్యాధియొక్క పూర్వపువృత్తాంతమును లక్షణములను క్రమక్రమవృద్ధియును సంగ్రహముగా వ్రాసి సమస్తజనులకు ప్రసిద్ధముగా తెలియచేయనపేక్ష గలవాడనైయున్నాను.

౨. పైనజెప్పినవ్యాధిని సాధ్యమైనపక్షమందు నీదేశములోలేకుండునటులనైనా లేక కొరవడునటులనైనా చేయవలయుననన్న కోరికగలవాడనైయున్నాడను.

౩. ఈవ్యాధి అత్యాశ్చర్యకరమైనదిగానున్నది - దానిలక్షణముల నేనిప్పుడు వివరించెద - ఈవ్యాధి అంటువ్యాధియనియును ఒకమనుష్యునియొక్క యావజ్జీవదశలో నొకపర్యాయమునకన్నా యెక్కువగా తగులుటలేదనియును సామాన్యవిధిగా గ్రహించవలసినది - ఈవ్యాధి జ్వరముతోటి ప్రారంభమై ఒకనియతకాలమునకు మంటలతోగూడిన చిన్నబొబ్బలతో బహుతరముగ దేహమాద్యంతము వ్యాపించుచున్నది.

౪. ఈబొబ్బలలో లెక్కించతగ్గభేదములుగలవు - అవియేమనగా - స్మాల్‌పాక్సనే పోలేరమ్మ - లేక - పెద్దమ్మ - మీజెల్సుఅనే ఆటలమ్మ - ప్లేగ్‌అనే సోకమ్మ - యీమూడువిధములయినవ్యాధులు నొకటికొకటి కొంత యించుమించుగా సమస్వభావముగలవిగానున్నవి.

౫. ఈవ్యాధులు ఒకనివద్దనుంచి మఱియొకనికి పెంచతగినవిగానున్నవి - ఈవ్యాధి అంటడమునకు ఆరోగ్యముగలమనిషి స్ఫోటకముగలమనిషినిగాని స్ఫోటకపురసులు మొదలైనవాటినిగాని తాకవలసినజరూరులేదు - ఇకనేమంటే స్ఫోటకముగలవానియొక్కగుడ్డలను తాకుటయేగాని లేక గాలిని ఆఘ్రాణించుటయేగాని చాలినదిగానున్నది.

౬. ఈస్ఫోటకము ఏలాగున ఆదిన ఉత్పత్తియైనదో దాన్ని తెలియచేయ నశక్యముగానున్నది - అయినను ఈవ్యాధిని ఒకరివద్దనుంచి మఱియొకరికి నిశ్చయముగా పెంచుతున్నారని తెలుసుకొనుటయె చాలినదిగానున్నది - ఇదిగాక వేరొక కారణమున్నది - స్మాల్‌పాక్సనే పోలేరమ్మవ్యాధిని మరి ఇతరవ్యాధులు నిలువనేరవు.

౭. ఈవ్యాధియొక్క స్వరూపములున్ను లక్షణములున్ను సార్వదా మనుష్యునికి దిగులుపుట్టించునంత భయంకరములుగానున్నవి - ప్రతిదేశమునందుండే చికి

symptoms, for, when it is severe, the whole body is covered with small pimples.

8. Query—If the matter of that pimple be taken on the point of a lancet, and applied to the skin of a person who never had intercourse with such a patient, what will happen?

9. Answer—For a short time nothing can be seen outwardly, after that fever comes on, and numerous small pimples make their appearance; these gradually ripen into pustules similar to the pustule from which the matter was originally taken.

10. When a person in health remains in the house of one suffering from small pox for a certain time, and inhales the bad air that issues from his body, he will also be attacked in the same way.

11. In this place there are four things deserving observation.

1st. The reception of the poison of this disease into the system.

2nd. For a short time weariness of the body is produced.

3rd. The disease breaks out with the nature and symptoms similar to the first patient.

4th. Above all, the very great increase of the poisonous matter is wonderful.

12. From the birth of Christ up to 800 years, this disease was not known in Europe, because the ancient Physicians of Greece and Rome have well observed and explained diseases, but they have written nothing about small pox.

13. It is certain that this disease prevailed in China and Hindoostan for a long time, a thousand years before the birth of Christ, so that up to the present time it is upwards of 2800 years.

త్సకులు దీనిలక్షణములను పూర్ణముగా కనిపెట్టియున్నారు - ఈవ్యాధి బలిష్ఠమయినప్పుడు దేహామాద్యంతమున్ను చిన్నచిన్నబొబ్బలతో నిండిపోతున్నది.

౮ - ప్రశ్న. ఆబొబ్బయొక్కరసిని కత్తిమొనసంటించుకొని యావ్యాధికలిగినమనిషితో సంబంధములేని మరియొకమనిషియొక్క చర్మమునకు తాకించిన అందువలన నేమౌను?

౯ - జవాబు. కొద్దికాలమువరకు వెలపల యేమిన్ని కనుపడదు ఆవల జ్వరముకనుపించి చపటకాయలవలె ఒడలంతా పేలుతున్నది - అవి క్రమక్రమముగాపండి పూర్వము యేబొబ్బలోనుండి రసియెత్తబడినదో ఆబొబ్బవంటిబొబ్బలుగానవుచున్నవి.

౧౦. పోలేరమ్మకనుపించియున్నమనిషియుండేయింట్లో ఆరోగ్యముగానుండే మనిషి వాసముచేయుచూనుంటే వాడు ఆపోలేరమ్మవ్యాధిగలిగినమనిషిదేహమునుంచి వెడలే చెడ్డవాయువును ఉశ్వాసించుటవలన ఆరోగ్యదేహికిన్ని ఆవ్యాధిసంభవించుచున్నది.

౧౧. ఈవిషయములో నాలుగుకార్యములు నిధానించి తెలుసుకోతగ్గవిగానున్నవి.

౧ - ఈవ్యాధియొక్కవిషము దేహతత్వములో వ్యాపించుచున్నది.

౨ - కొద్దికాలములో దేహములో నలమటతోచుచున్నది.

౩ - ఆవల ఈవ్యాధి మొదటకలిగినవారికి ఏస్వభావముతోనున్న ఏగుణములతోనున్న కనుపించినదో ఆస్వభావముతోటిన్ని ఆగుణములతోటిన్ని ఆరోగ్యముగల దేహికిన్ని కనుపించుచున్నది.

౪ - ఇన్నిటికంటే నీవిషపురసియొక్క మిక్కుటపు వృద్ధి హాశ్చర్యముగానున్నది.

౧౨. క్రైస్తుపుట్టినదిమొదలు ౬౦౦ సంవత్సరములపర్యంతము ఈవ్యాధి సీమలో తెలియకనుండెను - ఎందువల్లనంటె - గ్రీస్ - రోమ్ - ఈదేశములలోని పూర్వపుచికిత్సకులు వ్యాధులను నిధానించితెలుసుకొని వాటినిగురించి వాటివాటికార్యములను తెలియచేసియుండిరి అయితే ఈపోలేరమ్మవ్యాధినిగురించిమాత్రము వారేదొకటిని వ్రాయలేదు.

౧౩. క్రైస్తుపుట్టడమునకు ౧౦౦౦ సంవత్సరములకు పూర్వము చైనాదేశములోనున్ను హిందూస్థానములోనున్ను గలిగియుంటూ ఉన్నదనుటకు సంశయము ఏమాత్రములేదు - కాబట్టి ఇదివరకు ఈవ్యాధిపుట్టి ౨౬౦౦ సంవత్సరములకుపైన అయినది,

14. It was ascertained from the books of some Arabian Physicians, that in the very year Mahomet was born, this disease began in Arabia; subsequently, wherever the Arabs went to war, the disease spread itself through them, in short, it reached Europe about the time the Moors went to Spain, so that a great many persons were destroyed by the rapid spread of this dreadful disease.

15. Although the inhabitants of many countries escaped this disease for several years, at last it spread, through the medium of others, and reached these places, and became established there.

16. Now my knowledge of this disease is correct, for it is certain that in America, which is called the new world, prior to 357 years, this disease was not there; at last, a negro suffering from this disease was landed at Mexico, in the south of America, from him the disease so spread itself, that the whole of the country was desolated in a short time, so that 3,500,000 of people died only from this disease.

17. Accidentally, in another country, this disease was propagated in the same way, so that 16,000 persons, inhabitants of that place, or more than a fourth of the population died.

18. Since the introduction of small pox, the benefit derived by the prevention will D. V. be described.

19. This is the evidence of the effects, already described. In the capital of Denmark, before the introduction of the prevention, annually about 5,500 persons died of the disease. Government enforced on the inhabitants of the place the introduction of the prevention, and in about 8 years this disease had nearly disappeared.

20. It is here necessary to observe the symptoms, progress, and nature of this dreadful disease.

21. The disease sets in with shivering, followed with heat, dryness, and hardness of the skin, excited pulse, pain in the stomach, nausea, vomiting, headache, occasionally much delirium; sometimes the disease begins with convulsions; the pimples, in particular, in this

౧౪. ఈవ్యాధి మహ్మదుపుట్టినసంవత్సరములోనె అరబ్బీదేశములో నారంభించి ఆవల అరబ్బీదేశస్థులు యుద్ధమునకు ఎక్కడికిపోయినా వాండ్ల వెంబడితగిలి తుదకు మూర్సులనే తురకలు స్పెయిన్ దేశమునకుపోయినప్పుడు యారోపందుకొని అచట ఈభయంకరమైనవ్యాధియొక్క దురితవ్యాపారముచేత ననేకప్రజలు మడిసిపోయిరని అరబ్బీదేశపు చికిత్సకులయొక్క గ్రంథమువల్ల నిశ్చయించబడియున్నది.

౧౫. అనేకదేశస్థులు అనేకసంవత్సరములు ఈవ్యాధివలన తప్పించుకొనియుండినా తుదకు నితరులవల్ల నాదేశములనంది ఆదేశములలోనున్న ఊర్జితపడియుంటున్నది.

౧౬. ఈవ్యాధినిగురించి నాకుతెలిసియుండేసంగతి సరియయినదనుటకు సంశయములేదు - ఎందువల్లనంటే నవీనప్రపంచమనిచెప్పబడే అమరికాదేశములో ౩౫౭ సంవత్సరములకు పూర్వము ఈవ్యాధీ యచ్చటలేకయుండెను - అట్లుండగా నీవ్యాధిచే బాధపడుచుంటిన నీగ్రో ఆనే ఒకకాపరివాడు దక్షిణపు అమరికాదేశముయొక్క మెక్సికోఅను పట్టణములో దిగినందున వానివద్దనుంచి ఆవ్యాధి అన్యత్ర వ్యాపించి కొద్దికాలములోనిదేవ్యాధివలన ౩౫౦౦౦౦౦ జనము మడిసిపోయి యాదేశమాద్యంతము పాడుపడిపోయనది.

౧౭. ఇదేరీతిగా మరియొకదేశములో నీవ్యాధి ఆకస్మికముగా సంభవించి ఆదేశపుజనులలో నాలుగుపాళ్లలో నొకపాలుకంటే నెక్కువగానే అనగా సుమారు ౧౬౦౦౦ జనము మడిసిపోయినది.

౧౮. ఈపోలేరమ్మవారు ప్రవేశమయినదిమొదలు దానినిలుపుదలచేయునట్టి ప్రతిక్రియవలనకలిగినక్షేమము దేవుని అనుగ్రహమువలన నీక్రిందవ్రాయబడుతున్నది.

౧౯. ఇదివరకు చెప్పియుండేగుణములకు ఇది సాక్ష్యముగానున్నది - డెన్మార్కనేదేశముయొక్క రాజధానియందు నీవ్యాధికి ప్రతిక్రియచేయ నారంభించుటకు పూర్వము సంవత్సరము ౧ కి ౫౫౦౦ ప్రజ యీవ్యాధివలన కూలుచుండెను ఆదేశపు రాజాంగంవారు ఈప్రతిక్రియను బలోద్బందిగా ప్రవేశింపబెట్టిన నెనిమిది సంవత్సరములకు నీవ్యాధి మానిపోయెను.

౨౦. ఈభయంకరమైనవ్యాధియొక్క యారంభసూచకమును దానివృద్ధిని దానిస్వభావమును నిచటతెలియపరచుట నావశ్యముగానున్నది.

౨౧. ఈవ్యాధి కనుపించేటప్పుడు చలిజ్వరముతోడ ప్రవేశమై చర్మములో ద్రవమెండి కరుకుబడియుంటున్నది - ధాతుపులో వేగముగలిగియుంటున్నది కడుపులో కుట్టుకలుగుతున్నది - అరోచకమున్ను వాకరయున్ను తలనొప్పిన్ని కదాచిత్తుగా భ్ర

disease, generally appear on the 3rd day after fever, the sooner this appear so much the severer is the disease.

22. The pimples first begin to appear on the face, after on the neck, then on the wrist, subsequently on the body, and lastly on the lower extremities; the pimples continue to appear for 5 days; by degrees these ripen into pustules, till the eighth day, when they maturate and break on the same day, and form scabs; in 4 or 5 days more, these scabs begin to drop off; the above description is the general rule of the disease, but sometimes there are exceptions to this.

23. Examples of the mortality of this disease can be given from the books of all nations, but this is not necessary, because in this country and in every house the loss is well known; at the present time, in the surrounding villages, the young and old are dying daily, for instance in the station of Jaulnah itself, in the space of four months 4,000 persons were destroyed.

## VACCINATION.

24. This is a term derived from Latin, it was originally vacca, which means a cow. Vaccination implies that it was taken from a cow, because the matter used as a preventive for small pox, was taken from that animal in the beginning.

25. From the disease being taken from an animal and applied to the human being, it prevents the disease of small pox. This has been approved of by physicians and written in their books.

26. I will briefly write how this wonderful discovery took place originally, and how it was made known to the world. Dr. Jenner, whose name through this discovery is rendered famous and memorable,

మయున్న కలుగుతున్నది - యెప్పుడైనా ఈదుప్పులతోనున్ను ఆరంభమవుతున్నది - ఈవ్యాధికనుపించేవారికి జ్వరమువచ్చిన మూడోదినము ముఖ్యముగా ముత్యములు పొడచూపుచున్నవి - త్వరలో ముత్యములు కనుపించునప్పుడెల్లా వ్యాధి బలిష్ఠమయినదని గుర్తెరుగవలశినది.

౨౨. మొదట నీముత్యములు ముఖమునందును తర్వాత మెడమీదను అనంతరము మణికట్లమీదనున్ను పిదప దేహముమీదనున్ను తుదకు కాళ్లమీదనున్ను కనుపించుచున్నది - అయిదుదినములుకనుపించుచూవచ్చి యెనిమిదిరోజులవరకు క్రమక్రముముగా పరిపక్వదశకువచ్చి ఆదినమే పండి పొక్కులుగట్టి మరీ - ౪ - ౫ - దినములలో పొక్కులురాలుచున్నవి ఈపైనజెప్పినది సహజమైనక్రమమని యెంచవలనీనది - ఇందుకు కొన్నిసమయములలో పైనజెప్పినక్రమమునకు వ్యత్యస్తముగాకూడా తటస్థమౌతున్నది.

౨౩. ఈవ్యాధివలన జనించుహింసకు దృష్టాంతములను అనేకదేశస్థులయొక్క గ్రంథములనుంచి తెలియపరచవచ్చును - అయితే అది యనావశ్యకముగా కనబడుచున్నది యెందువల్లనంటే ఈదేశములో ప్రతియింటనున్ను ప్రస్తుతములో చుట్టుపట్టునుండే ప్రతిగ్రామమునందుండే ప్రతియింటిలోనున్ను ప్రతిదినమున్ను ఆబాలవృద్ధాదులు చచ్చుచుండేసంగతి అందరికి స్పష్టముగా తెలిసీయున్నది - జొల్నాయను నొక్కపట్టణములోమాత్రము నాలుగునెలలలో ౪000 జనము ఈవ్యాధివలన మడినిపోయినది.

వాక్సినేషన్ అనగానమ్మవారుపొడిపించుట.

---

౨౪. ఈవాక్సినేషన్ అను పదము ల్యాటిన్ భాషనుంచిగ్రహింపబడ్డది - ఆదియందు నీపదము వాకాయనియుండినది - అందునకు - పశువు - లేక - ఆవులనీ యర్థము వాక్సినేషన్ అనుపదమునకు ఆవువల్లనుంచి గ్రహించబడ్డదని భావము - ఎందువల్లనంటే స్ఫోటకమునకు పరిహారమైనపాలును ఆదిలో ఆజంతువువల్లనుంచి గ్రహించబడ్డది.

౨౫. ఈవిధముగా జంతువువల్ల గ్రహింపబడినవ్యాధి మనుష్యులకు తాకించినప్పుడు స్ఫోటకమును మాన్పుతున్నది - ఇట్టిక్రియను చికిత్సకులు సరియనిమెచ్చుకొని అందునగురించి వారిగ్రంథములలో వ్రాసీయున్నారు.

౨౬. ఆదియందు ఈహాశ్చర్యకరమైనక్రియను యెట్లాకనిపెట్టి లోకమునకు ప్రకటనపరచినారో దాన్ని సంగ్రహముగా తెలియజేయుచున్నాను - డాక్టర్ జన్నరనే ఒకచికిత్సకునివల్ల నీక్రియ యూదిలో కనిపెట్టబడినందువలన నతనీయొక్కనామ

so that he will never be forgotten, moreover he will ever be remembered on account of the great obligation he conferred on mankind.

27. In Europe there was a place where a great many cowherds resided, they believed that whoever took cow pox from the cow, never took the small pox: with this the above doctor became acquainted.

28. The meaning of cow pox is the pustules of a cow, that is a disease which appears on the udder of a cow, and from these pustules the hands of the milkers were affected.

29. Dr. Jenner took small pox matter on the point of a lancet and applied it on the skin of those persons who had taken the disease from the cow, but no pustules were formed; thus he ascertained that this idea was correct, and the said Doctor was certain that if the cow pox was applied from one human being to another, it would remove the trouble occasioned by this dreadful disease, and by means of this new discovery he intended the said disease should be removed from the world.

30. Sixty-one years ago from this time, viz., on the 14th May 1796, to test this, he took the matter on the point of a lancet from the hand of a woman who had cow pox pustules and applied it on the arms of a girl 8 years of age, and he found, according to rule, that disease formed. After 2 months, to test whether small pox would affect her or not, he took small pox matter carefully, and having the skin on the same girl's arm well scarified, he applied it, but she did not take small pox.

31. Many people refused to believe this new discovery. It is useless to give an explanation of that; it is sufficient to know, that within six years all these believed in the new discovery, and it was published to the world. So that if the matter carefully taken from the cow be tried, it can be ascertained.

32. I will now briefly give the nature and progress of this disease.

ము ఎన్నెన్నటికి మరువకయుండునంత విఖ్యాతినిన్ని యశస్సునున్న చెందియున్నది-మరిన్ని ఆయనవలన మనుష్యసముదాయమునకు కలిగినమేలునుగురించి అతణ్ణి సర్వదా స్మరించనవుతున్నది.

౨౭. యూరోపుదేశములో పశువులుకాచేవారు అనేకులు వాసముచేయుచునుండెడు సెుకస్థలమువుంటూవుండెను పశువుకుకలిగేఅమ్మవారిని తాకించుకొన్నవారికి. స్ఫోటకమురాదని వాండ్లునమ్మియుంటూ ఉండిరి ఈయర్థమును పైనజెప్పినడాక్టరు గుర్తెరిగియుండెను.

౨౮. పశువుఅమ్మవారుఅనుటకు అర్థము ఆవుకుకలిగేబొబ్బలు అనగా పశువుయొక్క పొదుగుమీదకనుపించేవ్యాధి ఈబొబ్బలవల్ల పాలుపిండేవారిచేతులను ఆవ్యాధియంటుతున్నది.

౨౯. డాక్టర్ జన్నర్ అనే అతను స్ఫోటకముయొక్క పాలును అమ్మవారు పొడిచేకత్తిమొననంటించుకొని ఆవువ్యాధిగలిగియుండినమనుష్యులయొక్క చర్మమునకు తాకించెను అయితే వాండ్లకు ముత్యములు లేవనందున పశువులుకాచేవారికి కలిగియుండిన యభిప్రాయము సరియయినదినిన్ని - ఈపశువుయొక్క స్ఫోటకమును - ఒకమనిషినుంచి మరియొకమనిషికి తాకించినట్టులయితే ఈభయంకరమైనవ్యాధివలన సంభవించేశ్రమ నివారణమౌనని మనస్సునవిశ్చయించుకొని యిట్లు నూతనముగాకనిపెట్టిన యుపాయమువలననీవ్యాధిని లోకమునుంచి నివృత్తిచేయవలయునని కోరియుండెను.

3౦. ౭౧ సంవత్సరమునకుపూర్వంఅనగా ౧౭౯౬ సం॥ మే నెల ౧౪ తేది మొదలు ఈవిషయమును పరీక్షించగలందులకై గోమశూచకముగలిగియుండిన యొక స్త్రీయొక్క చేతిముత్యములయందలిపాలును అమ్మవారుపొడిచేకత్తిమొనను తాకించుకొని ౮ సంవత్సరములుగల సెుకచిన్నదానియొక్క రెట్టలకు నంటించెను - రూలుప్రకారమూవ్యాధి యాచిన్నదానికికలిగినదాన్ని అతను కనుక్కొనెను రెండుమాసములకుతదనంతరము స్ఫోటకము ఆచిన్నదానికి అంటునో అంటదోయని పరీక్షించగలందులకు స్ఫోటకముయొక్క పాలును జాగ్రతగాతీసుకొని యాచిన్నదానిరెట్టలమీది చర్మమును చక్కగాగీరి ఆపాలును ఆచిన్నదానికివేసెను అయితే స్ఫోటకము దానికిఅంటకపోయెను.

3౧. ఈప్రకారము కొత్తగాకనిపెట్టినవిషయమును అనేకజనులు నమ్మకపోయిరి అందునగురించినవిశదమును తెలియచేయడము అనావశ్యకముగానున్నది - అట్టివారున్న ౭ సంవత్సరములలో పైనజెప్పినసంగతిని నమ్మినారని తెలుసుకొనుటయె చాలినదిగానున్నది పశువమ్మవారియొక్క పాలును జాగ్రతగానెత్తి పరీక్షచేసినపక్షమందు అందులవాస్తవము చక్కగాతెలుసుకొనవచ్చునుఅని లోకమంతా ప్రసిద్ధపరచబడ్డది.

3౨. ఈవ్యాధియొక్క స్వభావమునున్ను అందుల క్రమక్రమవృద్ధినిన్ని సంగ్రహముగానేనిక్కడ తెలియపరచుచున్నాను.

33. If the matter of cow pox be applied on the arm, the wound looks red and inflamed on the 2nd or 3rd day. On the 4th or 5th day a vesicle becomes visible on the skin, of the colour of a pearl, filled with lymph, this gradually increases till the 8th day, when the pustule is from $\frac{1}{4}$ to $\frac{1}{2}$ an inch, wide like the pustule of small pox, with raised edges and a central depression; in it are from 10 to 14 small cells, if any one of these be carefully punctured, the fluid from that cell only escapes, the others continue filled; up to the 7th, 8th or even 9th day the burning around this vesicle is similar to that of the said pustule. After that it spreads circularly, and the redness increases up to the 9th or 10th day, from the 11th day it begins to decrease, fades, and gets the colour of the skies, after 2 or 3 days a kind of hardness is produced, and the pustule constitutes a black circular scab; this, by degrees, gets hard and dries, and at last about the 20th day it falls off.

34. The mark on the skin is little less than half an inch wide, circular and depressed in the centre, and streaked with the marks of small indentations, these are seen in room of the cells in the pustule. On the 8th day a little fever comes on and soon subsides, this fever is like the secondary fever of small pox to all appearance, and according to our judgment, this is the test of the protection against small pox.

35. Query—Will Vaccination fully prevent small pox?

36. Answer—According to rule it will, but it is certain that there are exceptions to this rule. Although it is certain that the Vaccine pustule prevents small pox in many persons, this has happened and will happen; but to some, full protection from Vaccination will not occur, but it is positive, that should any one take small pox after Vaccination it will not be severe, and above all, it will never cause loss of life.

37. If any person dispute the operation of Vaccination affording protection, it is necessary that the readers of this treatise should explain

౩౩. పశువమ్మవారియొక్క పాలును రెట్టలమీదవేసినట్టయితే ఆగాయము ౨ వ దినం ౩ వ దినం ఎర్రగానున్న మంటగలిగినదిగానున్న కనుబడుతున్నది నాలుగోదినం అయిదోదినం ఆచర్మముమీద నేతులుగూర్చుకొన్న ముత్యపువర్ణముగల నొక చిన్నబొబ్బ పొడజూపుచున్నది అది ౮ ది దినములవరకు క్రమక్రమముగా వృద్ధియయి స్ఫోటకముయొక్క బొబ్బవలె కాలంగులము మొదలు అరంగులమువరకు వెడల్పరించుకొని ఉబ్బుకొన్న అంచులుగలిగియుంటున్నది - మధ్యభాగమందు సొట్టబడియుంటున్నది ఆబొబ్బలో ౧౦ ది మొదలు ౧౪ వరకు బెజ్జములుగలిగియుంటున్నది అందులో నొకటిని జాగ్రతగా వగలకొట్టినట్టయితే ఆబెజ్జమునందుండేద్రవమమాత్రము వెలిబడిపోతున్నది తక్కినది యథాప్రకారం - ౬ - ౮ - లేక ౯ వ దినంవరకు నిండియుంటున్నది ఈముత్యమునకు చుట్టుగలిగేమంట బొబ్బకుచుట్టుగలిగేమంటవలెనే యుంటున్నది - తదనంతరం ఆమంట వర్తులముగా పెరుగుతున్నది దానియొక్క రక్తిమము ౯ లేక ౧౦ దినమువరకు వృద్ధియవుచూయుంటున్నది ౧౧ దినము మొదలు మంటతగ్గనారంభించి వాడుతున్నది అప్పట్లో నది మేఘవర్ణముగానుంటున్నది ౨ - ౩ దినములకు అనంతరం ఒకవిధమైనకర్కశముగలిగి యాబొబ్బ గుండ్రముగా నల్లముద్దపక్కకట్టుతున్నది ఆపక్క క్రమక్రమముగా గట్టిపడియెండి తుదకు ౨౦ యోదినముకుసమీపముగా రాలిపోతున్నది.

౩౪. చర్మముమీదగలిగినమచ్చ కొంచము ఇంచుమించుగా నర్థాంగులముయొక్క వెడల్పుగలిగి వృత్తముగానున్న మధ్యేఅణిగిపోయిన్ని చిన్నచిన్నబొబ్బలయొక్క గురుతులవంటి గీతలున్ను కలిగియుంటున్నది యీగీతలు బొబ్బలోబెజ్జములుండినస్థలములోనుంటున్నవి ౮ వ దినము స్వల్పముగా జ్వరముతగిలి శీఘ్రముగా తీసిపోతున్నది ఈజ్వరముచూడడమునకు స్ఫోటకమునకుతగిలేజ్వరమువలె ఉంటున్నది ఈజ్వరము స్ఫోటకమురాకనుండడమునకు నిదర్శనమైనదని చికిత్సకులయొక్క బుద్ధికి తోచబడుతున్నది.

౩౫ - ప్రశ్న. అమ్మవారుపొడుచుటవల్ల స్ఫోటకము పూర్ణముగా నివారణమౌతున్నదా?

౩౬ - ఉత్తరము. ఏర్పడియుండేనిబంధనప్రకారం నివారణమవుచున్నది - అయితే ఆనిబంధనకు వ్యతిరేకములున్ను కలిగియున్నవి - అమ్మవారుపొడిచినముత్యమువల్లనే నేకులకు స్ఫోటకమురాకపోయినదన్న అర్థము వాస్తవమైనదనిన్ని ఇదివరకు సంభవించిన్ని ఇకనున్న సంభవించపొయ్యేదిన్ని గానుండినా కొందరివిషయంలోమట్టుకు ఈయమ్మవారుపొడుచుట స్ఫోటకమురాకయుండుటకు సంపూర్ణరక్షణముకానేరదు - అయినను అమ్మవారుపొడిచినయనంతరం ఏవరికైనా స్ఫోటకముకలిగినట్టాయనా అది అంతప్రబలముగానుండదనిన్ని మరిన్ని అది ప్రాణహింసచేయదనిన్ని నిశ్చయముగాగ్రహించవచ్చును.

౩౭. అమ్మవారుపొడుచుటవల్ల స్ఫోటకమురాకపోనునాయని యెవరయినా తర్కించినపక్షమునందు నొకతేప స్ఫోటకముకలిగినవారికి రెండవమారున్ను స్ఫోటక

that some who take small pox of itself, get it a second time, to these, if Vaccination is performed, it will not prevent the recurrence of small pox.

38. That the disease small pox is a destroyer of life, has already been explained; when Vaccination is carefully performed, it is necessary to observe the extent of its protection; evidence of this can be obtained from the records of English troops wherever stationed; the evidence so obtained is correct, because it is taken from the records of Government.

39. Look now at the results among the King of England's Cavalry and Infantry; in the course of 20 years, out of 44,611 persons, after Vaccination, only 3 died of small pox.

40. In other English possessions after the said protection was effected, in 60,000 persons one only died in 20 years.

41. In the Island of Ceylon in the said time, small pox spread greatly on three occasions; of 9,105 inhabitants who were not vaccinated, there died 3,208 from the said disease. In the same Island and at the same time, during the prevalence of small pox, of the English army there present, only 4 persons died: from these evidences we can give many proofs, but it is hoped that these examples are sufficient for all rational people, because the benefit of Vaccination to mankind is very great, and this is a news in which the high as well as the low benefit.

42. Above all, it is necessary that Government should confer this benefit on the inhabitants; it can be done with great nicety. It is necessary that the readers of this treatise should consider the examples here written, and first vaccinate the males and females, and then their household servants, from the practice of which small pox will be prevented.

43. Let it be known to all that to remove this dreadful disease, Government have conferred on its subjects a great favour by appointing Vaccinators in every Village; whoever wish to be vaccinated should go to the Hospitals, where for this purpose people are appointed, and it is certain that the remedy for this dreadful disease will be applied; from this no inconvenience will be experienced; after listening to these beneficial words, not practising it would be as if you had cut your own foot with an axe.

ము కలుగుతున్నదిగదా అట్టివారికి అమ్మవారుపాడిచినా స్ఫోటకమురానివ్వకచేయనే రదని యీగ్రంథముజదివెడువారు తెలియచేయవలసినది.

౩౮. ఈస్ఫోటకమనువ్యాధి ప్రాణహింసకరమైనదని యింతకుపూర్వమే విదితపరచియున్నది - అమ్మవారు జాగ్రతగాపాడిచినంతట అందువలననెంతసంరక్షణకలుగుతున్నదో దాన్ని తెలుసుకొనవలసినది జరూరుగానున్నది - ఇందుకు నిదర్శనములు ఇంగ్లీషువారియొక్క దండుతోచేరిన రికార్డులవల్ల తెలుసుకొనవచ్చును - ఆప్రకారము తెలుసుకొనేప్రమాణములు నిండాసరియయినవిగానున్నవి - ఎందువల్లనంటె - గౌరన్మెంటువారిరికార్డులవల్ల తెలుసుకొనేఅర్థముగనుక ఇంగ్లీషువారియొక్కదండులోప్రవేశించేమనిషికి తత్పూర్వం అమ్మవారుపాడిపించకయుండినపక్షమందు ఉద్యోగములోప్రవేశించేటందుకుపూర్వమే వానికి అమ్మవారుపాడుస్తున్నారు అందువల్లనింగ్లీషుసోజర్లుఅందరు స్ఫోటకవ్యాధి నివారణవలనకలిగే ఆదాయమును చెందుతున్నారు.

౩౯. ఇంగ్లండ్దేశపురాణివారికేవాల్రిఅను గుర్రపుదళములోనున్న ఇర్ఫెన్త్రీఅను కాల్బలములోనున్న గడిచిన ౨౦ సంవత్సరములలోగలిగిన క్షేమమును గురించి విచారించిచూడుము-అమ్మవారుపాడిచిన ౪౪౬౧౧ ప్రజలలో ముగ్గురుమట్టుకే స్ఫోటకంవలన చనిపోయినారు.

౪౦. ఇంగిలీషువారి యితరదేశములలో అమ్మవారుపాడిపించిన ౬౦౦౦౦ జనములలో ౨౦ సంవత్సరములలో సొకడుమట్టుకే స్ఫోటకమువలన మృతిచెందినాడు.

౪౧. సీలోన్ అనులంకలో పైనచెప్పినకాలములోపల మూడుపర్యాయములు స్ఫోటకముతటస్థమైనది అమ్మవారుపాడవనీ ౯౦౧౦౦౫గురుకావులలో ౩౨౦౮ మంది పైనచెప్పినవ్యాధివలనమరణమునుచెందిరి అదేలంకలోస్ఫోటకముప్రబలముగానుండినకాలములలోనుంటూఉండిన ఇంగిలీషువారిదండులో ౪ గురుమాత్రమేచనిపోయిరి-ఇటువంటి దృష్టాంతమువలనమేముఅనేకప్రమాణములనుతెలుపగలముఅయితేఇప్పుడుదహరించబడియుండేదృష్టాంతములేవివేకులైనవారికిచాలినవిగానుంటున్నవి-మనుష్యసముదాయమునకు అమ్మవారుపాడుచుటవలనగలుగుక్షేమము మిక్కిలివిశేషముగానున్నది ఈవృత్తాంతము గొప్పవారికేమి సామాన్యులకేమి తెలియుట మిక్కిలి క్షేమకరముగానున్నది.

౪౨. మరిన్నిగౌరన్మెంటువారు ఇట్టిక్షేమమునుప్రజలకుకలుగచేయవలసినదిమిక్కిలిజరూరుగానున్నదిఅదిబహునాజూకుగానున్నచేయవచ్చును ఈగ్రంథమునుజదివెడువారు ఇందులోవ్రాసియుండెడిదృష్టాంతములనుయోచించి తమతమకుటుంబములయందు ఉండేపురుషులకున్న స్త్రీలకున్న ముందుగా అమ్మవారుపాడిపించి ఆవలతమయింటిసేవకులకుపాడిపించినను స్ఫోటకము తమతమకుటుంబములలో లేకుండునటులచేయగలరు.

౪౩. ఈభయంకరమైనవ్యాధిని నివర్తిచేయగలందులకై గౌరన్మెంటువారు తమకాపులపట్ల దయాపూర్వకముగా ప్రతిగ్రామములలోనున్న వాక్సనేటర్సుఅను అమ్మవారుపాడిచేవారిని ఏర్పరచియున్నారని సమస్తమయినవారున్న గుర్తెరుగవలసినది - అమ్మవారుపాడిపించుకొనవలెనన్న అపేక్షగలవారు ఈనిమిత్తమై మనుష్యులను ఏర్పాటుచేసియుండే ఆస్పత్రులకుపోవలసినది అచ్చట నీవ్యాధికి ప్రతిక్రియను నిశ్చయముగాచేయుదురు - అందువలననేదొకకష్టముగాని సంకటముగాని సంభవించనేరదు - ఈమేలయినవార్తలువినినతర్వాత మీరాకార్యమునుచేసుకొనకపోతే మీచేతిగొడ్డండ్లతో మీకాళ్లను మీరేనరుక్కున్నవారవుచున్నారు.

44. The practice of small pox inoculation has been put a stop to after the discovery of Vaccination ; but if any one ask what small pox inoculation is, tell them that if the matter taken from the body of a small pox patient be applied to the arms of another, the same kind of small pox pustules will come out ; the evil is that it comes out on the whole body by inoculation, and through the air affects people in health, produces small pox, and thus communicated from one to another it spreads all over the country : therefore Government are anxious that it should be put a stop to. By practicing Vaccination, all this evil will be avoided, and small pox be eradicated from the country.

౪౪. వాక్సినేషన్ అను అమ్మవారుపాడిచేమార్గమును కనిపెట్టినతర్వాత స్ఫోటకపుఅమ్మవారిపాలుఎత్తి అమ్మవారుపాడిపించేమార్గమును నిలిపివేసినారు-స్ఫోటకపు అమ్మవారుపాడిపించేమార్గముఏట్టిదని యెవరయినా పృచ్ఛచేసినపక్షమందు స్ఫోటకముగలనొకమనిషియొక్క శరీరమునుంచి రసులుయెత్తి మరియొకనియొక్క రెట్టలకువేసినట్టాయనా వానికి అదేమాదిరిగా స్ఫోటకపుబొబ్బలు లేచుచున్నవి అయితే ఇందులోనొకదోషమున్నది-అదియనగా ఆపాలుతోనమ్మవారుపాడిపించినమనిషికి రెట్టలమీద బొబ్బలులేచి దానితోటినిలువక దేహమాద్యంతము బొబ్బలులేస్తున్నవి మరిన్ని ఆ చెడ్డగాలి సోకుటవలన మంచిఆరోగ్యస్థితిలోనుంటూవుండేమనుష్యులకు ఆప్రకారము సంభవించి ఒకరినుంచియొకరికితాకి దేశమాద్యంతమున్ను వ్యాపించుచున్నది - గనుక యీమార్గమును బొత్తిగానిలిపివేయవలెనని గౌరన్మెంటువారు అపేక్షగలవారయియున్నారు-వాక్సినేషన్ అనుఅమ్మవారుపాడిచేమార్గమువల్ల నీదోషము నివారణముగాగలదు స్ఫోటకమనువ్యాధిన్ని దేశములోపుట్టు చెడమానిపోవును.